# సింధూ నాగరికత

ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్ రావు

చరిత్ర శాఖాధిపతి

ప్రభుత్వ పురుషుల కళాశాల(అటానమస్)

కడప.

- 1922 వరకు మన చరిత్ర ఆర్యులతో ప్రారంభమైంది అని భావించేవారు

1921-22 లలో పురావస్తు త్రవ్వకాల వల్ల ప్రాచీన నాగరికత బయల్పడింది.

దీనితో భారతదేశ చరిత్ర ప్రాచీన నాగరికతలకు చేరింది.

- 1873 లో అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ (1871-85) పురాకస్తుశాఖ డైరెక్టర్ జనరల్ సింధూ ప్రాంతంలో పర్యటన

  ముద్రలు లభ్యం

  నాగరికత ఉన్నట్లు ఊహ

  అయితే 1921-22 లో త్రవ్వకాలు

- సర్జాన్ మార్షల్ నాయకత్వంలో
- 19221 - దయారంసాహ్నీ - హరప్పాలో
- 1922 - ఆర్.డి.బెనర్జీ - మొహంజోదారోలో త్రవ్వకాలు
- అవశేషాలు బయల్పడ్డాయి.

- సింధూ నాగరికత
- హరప్పా నాగరికత
- మూల భారతీయ నాగరికత
- ఈ నాగరికత తామ్ర శిలా యుగం నాటిది

విస్తరణ:

1. హరప్పా – పాకిస్తాన్ – పంజాబ్ – మౌంటోగోమారి

2. మొహంజోదారా – పాకిస్తాన్ సింధూ లార్ఖానా జిల్లా

3. అమ్రి, చన్హుదారో, దేబల్పూర్, లోథాల్, రంగపూర్, కాలిబంగన్, అలంగీపూర్, దోల్‌వీరా మొ॥ 100 ప్రాంతాలు

- వాయువ్యంలో హిందూకుష్ పర్వతాల నుంచి తూర్పున గంగాయమున అంతర్వేది వరకు
- ఉత్తరాన సట్లేజ్ నుంచి దక్షిణాన నర్మదానది వరకు.
- ఉ-ద 1100 కి.మీ, తూ-ప.1900 కి.మీ విస్తరించింది.

అందుకే –

- " భారత దేశంలో పేరు తెలియని మహాసామ్రాజ్రానికి ముఖ్య పట్టణాలు హరప్పా, మొహంజోదారో "

– స్టువర్ట్‌పిగాట్

“ ప్రాచీన నాగరికతలన్నింటిలో హరప్పా నాగరికత మిగిలిన నాగరికతలన్నింటి కంటే ఎక్కువ ప్రదేశంలో విస్తరించింది. ”

– మార్టిమర్ వీలర్

## కాలం:

- అనేక వాదోపవాదాలు

క్రీ.పూ. 2750 - 1500 సం॥ ల మధ్య

బాగా ఉన్నత దశలో వెలుగొందింది.

## లిపి:

- బొమ్మల లిపి
- సర్పలేఖనం
- ముద్రలపై బయల్పడింది
- ఎవ్వరూ చదవలేదు
- జి.ఆర్. హంటర్, ఫాదర్‌హీరాన్, ఎస్.ఆర్.రావు, యమ్.వి.ఎన్ కృష్ణారావు, ఐరావతం కృషి
- కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి
- ద్రావిడ భాషకు పూర్వరూపం – కొందరు
- సంస్కృతి భాషకు పూర్వరూపం – మరి కొందరు

## నాగరికతా నిర్మాతలు:

చరిత్ర కారుల మధ్య వాదోపవాదాలు

1. కొందరు – ఆర్యులు
2. మరికొందరు – నాగరికత విభిన్నం కనుక కాదు.
3. త్రవ్వకాలలో బయల్పడిన అస్థిపంజరాలలో అధికభాగం – “ మెడిటరేనియన్ జాతి ” కి చెందినవి కనుక – “ ద్రావిడులు ” అని తేల్చారు.

# సంస్కృతీ లక్షణాలు:

## నగరనిర్మాణాలు:

- పట్టణ నాగరికత, హరప్పా పెద్ద నగరం తర్వాత మొహంజోదారో, రూపార్, లోథాల్ వంటివి చిన్నవి " లోథాల్ " రేవు పట్టణం - నగర లక్షణాలు వున్న నగరం.

పట్టణాల్లో రెండు భాగాలు

పడమట ఎత్తైనప్రాంతంలో కోత

తూర్పు పౌర నివాసాలు

నగరం చుట్టు కొలత 4.8 కి.మీ॥

## కోటలు:

- అష్ట ముఖ దుర్గాలు
- పునాదుల వద్ద 13.5 మీ॥ మందం
- వేదికలపై నిర్మాణం 6-12 మీ॥ ఎత్తు
- పచ్చి ఇటుకలతో కట్టి కాల్చిన ఇటుకలతో తాపడం
- ప్రభుత్వభవనాలు, మత సంబంధమైన నిర్మాణాలు

## పౌరనివాసాలు:

- ప్రధాన వీధులు: ఉత్తర - దక్షిణాలు
- ఉపవీధులు: తూర్పు-పడమర
- రహదారులు: 4.3 - 10.2 మీ॥ వెడల్పు
- ఉప రహదారులు: 2.8-3.7 మీ॥ వెడల్పు
- వీధులకు రెండు వైపులా గృహాలు, అంగళ్ళు
- వరదల భయం వల్ల వేదికలపై నిర్మాణం
- వీధి దీపాలువుండేవి

- సంపన్నుల ఇల్లు

5, 6 గదులు

స్నానపు గదులు, మరుగుదోడ్లు, బావి పై అంతస్తులు

(పై అంతస్తులకు నీటి సౌకర్యం)

- సామాన్యుల ఇల్లు

2 గదులు మొదటి గదిలో స్నానగది

- అన్నింటికీ కలిపి బావి, మరుగుదోడ్లు

# భూగర్భ మరుగునీటి వ్యవస్థ:

- అత్యంత ఆధునిక సౌకర్యం
- భూమి అడుగున కాలువలు
- ఊరి బయట నిర్జన ప్రదేశాల్లో వదిలే వారు
  అక్కడక్కడ రంధ్రాలు శుభ్రపరి చేందుకు

## పౌరనిర్మాణాలు:

- కోటలలో వుండేవి
- హరప్పాలో 69 × 130 అడుగుల వైశాల్యం వున్న పెద్దనిర్మాణం
- గదులు, వస్తారా
- ధాన్యాగారంగా గుర్తించారు.

## మహాస్నాన వాటిక:

- మొహం జోదారో నిర్మాణాల్లో గొప్పది
- 39 అడుగులు, 23 అడుగుల పొడవు వెడల్పులు,

  8 అడుగుల లోతు వున్న స్నానవాటిక
- దిగేందుకు మెట్లు
- నాలుగువైపులా వరండాలు, గదులు

- నీరు లోపలికి రావడానికి, బయటకు పోవడానికి సౌకర్యం
- వేడినీటి సౌకర్యం
- మత కార్యక్రమాలు, ఉత్సవాల సమయంలో ఉపయోగించి వుంటారు

లోథాల్‌లో రేవు పట్టణం, కోట

## సామాజిక వ్యవస్థ:

- పట్టణ నాగరికత వ్యవసాయం అభివృద్ధి
- గోధుములు, బార్లీ, బఠానీలు వంటి పంటలు
- నిమ్మకాయలు, కొబ్బరికాయలు, దానిమ్మ, వివిధ కూరగాయలు
- పాలు, ఖర్జూరం

- ఎద్దు, ఆవు, గొర్రె, పంది, కోడి, నెమలి, తాబేలు, గాడిదలు మచ్చిక
- ఎద్దును పవిత్రంగా భావించరు
- గాడిదలు బరువులు మోసేందుకు
- గుర్రం అవశేషాలు సూర్కోతాద్‌లో లభ్యం
- లోథాల్ లో మట్టి గుర్రం

## వస్త్రధారణ:

- స్త్రీ, పురుషులిద్దరూ ఒకే రకమైన దుస్తులు
- ఉత్తరీయం, అంతరీయం
- సూదులు బయల్పడ్డాయి
- ఉన్ని నూలు, దుస్తుల వాడకం
- కుట్టడం తెలుసు

## శిరోజాలంకరణ-ఆభరణాలు:

- స్త్రీలు, జడలు, ముడులు
- పురుషులు పొడవైన జుట్టు వెనుకకు దువ్వి కట్టేవారు

రాగి, వెండి, బంగారు, ముత్యాలు, గవ్వతో చేసిన ఆభరణాలు సౌందర్య పోషకులు - ముస్తాబు భరిణేలు, దువ్వెనలు, అద్దాలు, మేజాలు లభ్యం

## గృహసామాగ్రి:

- మట్టి, శిల, వెండి, దంతం, రాగి, కంచు సామాగ్రి
- రాగి, మట్టి దీపపు సెమ్మెలు
- తామ్ర శిలాయుగానికి చెందిన నాగరికత

## వేడుకలు:

- బంతులాటలు, పాచికలు,
- మృగయావినోదం
- పిల్లలు వివిధ బొమ్మలు ఊలలు, గిలకలు
- అవయవాలు కదిలించే బొమ్మలు

## ఆర్థికవ్యవస్థ:

- నదీలోయ నాగరికత
- వ్యవసాయం అభివృద్ధి
- ధాన్యాగారాలు పన్నులు వస్తు రూపంలో వసూలు

పత్తిని పండించారు – " సింథన్ " అని పిల్చినట్లు తెలుస్తోంది

నవంబర్ లో విత్తనాలు నాటేవారు ఏప్రిల్ లో పంటలు

కోసేవారు

- వాణిజ్య వ్యాపారాలు అభివృద్ధి
- వస్తు మార్పిడి పద్ధతి
- రేవుపట్టణం వల్ల విదేశీ వ్యాపారం జరిగింది
- చైనా, ఈజిప్ట్, మెసపటోమియాలతో వ్యాపార సంబంధాలు

- తూనికలు, కొలతలు అమలు, బరువులు
- కొలత పరికరాలు
- త్రాసులు లభ్యం

## వివిధ వృత్తులు:

- మత్స్యకారులు, కుండలు, మట్టి వస్తువుల తయారి
- రాతి పనిముట్లు, లోహపని, అలంకరణ
- వస్తువుల తయారి నేతవర్గం – వంటివి అమల్లో

## మత వ్యవస్థ:

- ప్రకృతి ఆరాధన విధానం

  అమ్మతల్లి

- శివుడిని “ పశుపతి ” గా
- లింగాలు వంటి రాళ్ళు
- అశ్వత్థవృక్షం, సర్పాలు, స్వస్తిక్ చిహ్నం, యోని బొమ్మలు

## మృత సంస్కరణలు:

- కాల్చడం, ఖననం చేయడం
- ఖననం చేసే సమయంలో వారికిష్టమైన వస్తువులను వుంచేవారు.

## రాజరిక వ్యవస్థ:

- సరైన ఆధారాలు లేవు

  కోటలు, ధాన్యాగారాలను బట్టి వ్యవస్థ వుండేది.

- “ నిరంకుశ రాజ్యాధికారం కలిగిన మతాధి

  కారులైన ప్రభువులు పాలించిన రాజరిక

  వ్యవస్థ ”

– స్టువర్ట్ పిగాట్

## నాగరికతా పతనం:

- సింధూనది వరదలు
- ఆర్యుల దండయాత్రలు
- 
- అయితే అన్నీ ఒకేసారి క్షీణిస్తాయా అనే ప్రశ్న